# విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

## నెల్లూరు జిల్లా

బుధవారం 15 అక్టోబరు, 2025 | 4 పేజీలు


# సేవ్ ది గర్ల్ చైల్డ్ ర్యాలీ:డిఎంహెచ్‌వో

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సేవ్ ది గర్ల్ చైల్డ్ (ఆడపిల్లల్ని రక్షిద్దాం) క్యాంపెయిన్‌లో భాగంగా మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలి నిర్వహించారు. ర్యాలి రైతు బజార్ లోనే పట్టణ ఆరోగ్య కేంద్రం నుంచి నవాపేట, స్టోన్స్ హౌస్ పేట మీదగా కొనసాగింది. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి సుజాత ప్రారంభించారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు ఆడపిల్ల పుట్టుక ఆవశ్యకతపై, లింగ వివక్షత నిర్మూలనపై పెద్ద ఎత్తుననినాదాలుచేస్తూప్రజలకి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ విసుజాతమాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లల పుట్టుక చాలా అవసరమని, ఆడపిల్లని పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం, ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా అని పిలుపునిచ్చారు. ఈ సంవత్సరం అంతర్జాతీయ బాలిక దినోత్సవం నినాదం అయినా “నేను ఆడపిల్లను- మార్పు నాతోనే ప్రారంభం” అనే నినాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఆడపిల్లల్ని ఆ దిశగా చైతన్యం పరచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని అన్నారు. లింగ వివక్షత పూర్తిగా నిర్మూలించాలని, బాలికలకు ఆరోగ్యం–చదువు కల్పించినప్పుడు వాళ్ళు అన్ని రంగాల్లో రానిస్తారని, ప్రస్తుత పరిస్థితుల్లో బాలురు కంటే బాలికలే అన్ని రంగాల్లో ముందుంటున్నారని, దీన్ని ప్రతి ఒక్క తల్లిదండ్రులు గుర్తించి ఆడపిల్లల్ని బాగా చదివించి, వారికి ఇష్టమైన రంగంలో ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించేలాగా, ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తమ వంతు ప్రోత్సాహం అందించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలోడిఎల్ఎటిఓ డాక్టర్ షేక్ ఖాదర్ వలీ, డిఐఓ డాక్టర్ ఏ ఉమామహేశ్వరి, డిపిఎమ్ఓ డాక్టర్ ఎం రమేష్, డిఎంఓ హుస్సేనమ్మ, డెమో కే కనకరత్నం, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ మిస్బాసుల్తానా, డిప్యూటి హెచ్ఈవో ఏ వెంక వెంకటేష్, హెల్త్ సూపర్వైజర్ కరుణమ్మ, కమ్యూనిటీ ఆర్గనైజర్ వేణు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, నర్సింగ్ విద్యార్థినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

#### భవిష్యత్ తరాల మనుగడకు

# ఆడబిడ్డలను కాపాడుకోవడం మనందరి బాధ్యత: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : భవిష్యత్ తరాల మనుగడకు ఆడబిడ్డలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. నెల్లూరు నగరంలోని డికెడబ్ల్యు కళాశాల నుంచి కెవిఆర్ పెట్రోలు బంకు మీదుగా కొనసాగిన ర్యాలీలో అధికారులు, అంగన్ వాడీ, వైద్యారోగ్యశాఖ సిబ్బందితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. బాలికా విద్య లేకుంటే జగతికంతా మిధ్య, రేపటి తరాల ఆశాజ్యోతి ఆడపిల్ల, కూతురు కుటుంబానికి అందమైన కానుక, మానవజాతికి మూలంఆడపిల్ల, ఆడపిల్లనుకాపాడుకుందాం.అందమైన సమాజాన్ని నిర్మించుకుందాం వంటి నినాదాలతో ర్యాలీ కొనసాగింది.ఈ సందర్భంగా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ ఒక ఇంట్లో ఆడబిడ్డ చదువుకుంటే ఆ కుటుంబంతో పాటు సమాజం కూడాఅభివృద్ధిచెందుతుందన్నారు. ఆడపిల్ల ఇంటి వెలుగు అని, ఆమె అనుకుంటే ఏద్కైనా సాధించగలదని, కుటుంబం కోసం ఆమె చేసే త్యాగం మరెవ్వరూ చేయలేరని మహిళల ఔన్నత్యాన్ని, ప్రతిభా పాతవాలను కలెక్టర్ కొనియాడారు. ఆడపిల్లల అభ్యున్నతికి కుటుంబం, సమాజం, ప్రభుత్వాలు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందన్నారు. నేటి పోటీ పరీక్షల్లో కూడా బాలికలు ముందంజలో ఉన్నారన్న కలెక్టర్, బాలికలకు మెరుగైన విద్యను అందిస్తే వారు సమాజానికి విజయాలు అందిస్తారన్నారు.లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. జిల్లాలోని ప్రైవేటు వైద్యశాలలు, ల్యాబ్‌లలో లింగనిర్ధారణ పరీక్షలు చేసినట్లు తమ దృష్టికి వస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. భవిష్యత్ తరాల కోసం ఆడబిడ్డలను అత్యంత జాగ్రత్తగా కాపాడుకోవడం సమాజంలోని ప్రతిఒక్కరి బాధ్యతగా కలెక్టర్ చెప్పారు. జిల్లాలో వారంరోజుల పాటు ప్రజలకు ఆడబిడ్డల గొప్పతనం తెలిసేలా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ హేనాసుజన్, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుజాత, బాలల సంరక్షణ అధికారి సురేష్, ఇంటర్ మీడియట్ ప్రాంతీయ అధికారి వరప్రసాద్, ఐసిడిఎస్, వైద్యారోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొలం కాగితాలు ఉన్నా రైతుల్ని ఇబ్బంది పెడుతున్న వైనం

### ఆర్డీఓని ఆశ్రయించిన బాధితులు

విశాలాంధ్ర–ఆత్మకూరు : అనంతసాగరం మండలం, మినగల్లు పంచాయతీ, వెంకటరెడ్డి పల్లి గ్రామం లో నివసిస్తున్న బొజ్జా నాగమ్మ పేరుమీద మూడు ఎకరాల పొలం గవర్నమెంట్ ఇస్తే సాగు చేసుకుంటూ పంట పండించుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో భూమిని సాగు చేసుకునే సమయంలో వాళ్లనూ మొద్దు చిన పెంచలయ్య అడ్డగిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. రెవెన్యూ అధికారులు వచ్చి నీ దగ్గర కాగితాల్లో ఉన్నాయా ఎందుకు వాళ్ళని అడిగి ఇస్తున్నావు అని అడిగితే మొద్దు చిన్న పెంచలయ్య మా దగ్గర ఎటువంటి కాగితాలు లేవు కానీ ఆక్రమిస్తాం ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ రెవిన్యూ అధికారులను భూమి ఉన్న రైతులను, బెదిరిస్తున్నాడు.వీరికి స్థానిక విఆర్ఓ సపోర్టు లభించడంతో వీరి వద్ద ఎటువంటి కాగితాలు లేకున్నను పొలం ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తూ దౌర్జన్యానికి దిగుతున్నారని తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలంటూ బొజ్జా పెంచలయ్య కుటుంబం ఆత్మకూరు ఆర్డిఓ బి పావని ఆశ్రయించారు.వీరు ఇచ్చిన అర్జీని పరిశీలించిన ఆర్డిఓ తమ వద్ద ఉన్నా రికార్డుల ప్రకారము పొలం బొజ్జ నాగమ్మ పేరిట ఉందని అందువల్ల దీనిపై మీదే పూర్తి హక్కు మీకే ఉందని మీ పొలంలోకి వేరే ఎవరైనా వచ్చి కూడా అది చెల్లదని ఈ విషయంలో మీకు రికార్డు పరంగా కాగితాలు అందించి, పోలీస్ ప్రొటెక్షన్ కు లెటర్ ఇస్తామని హామీ ఇచ్చారు.

#### టెక్‌ప్రపంచంలో ఏపీ

# చరిత్రాత్మక అడుగులు కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : టెక్ ప్రపంచంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చరిత్రాత్మక అడుగులు వేసింది.రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తూ విశాఖపట్నం కేంద్రంగా 87వేల కోట్లపెట్టుబడులువెల్లువెత్తాయి. ఐటీదిగ్గజ సంస్థ గూగుల్ విశాఖలోఅడుగు పెట్టేలా అనుబంధ సంస్థ రైడెన్ ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది .కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్ సమక్షంలో గూగుల్ సంస్థ ప్రతినిధులతో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి లోకేష్‌లు ఒప్పదం చేసుకున్నారు. ఢిల్లీలోని తాజ్ మాన్‌సింగ్ హోటల్‌లో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇతర కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి.. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఢిల్లీలో గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సీఈఓ థామస్ కురియన్‌తో భేటీ అయిన సీఎం చంద్రబాబు,నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, లోకేశ్ ఈ మేరకు వివిధ అంశాలపై చర్చించారు. ఈ ఒప్పందంతో విశాఖను ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ నగరంగా రూపొందించడంలో తొలి అడుగు పడినట్లయింది. గూగుల్ డేటా సెంటర్ విశాఖలో కార్యకలాపాలు ఆరంభించే తరుణంలో భారతదేశ లో ఏ 1రాజధానిగా ఆంధ్ర ప్రదేశ్ గుర్తింపు పొందుతుంది. అమెరికా బయట అతి పెద్ద ఏఐ కేంద్రాన్ని విశాఖపట్నంలో పెడుతున్నారు. వచ్చే ఐదేళ్లలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. సీఎం చంద్రబాబు దిశా నిర్దేశంలో ఐటీ – ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ అవిశ్రాంత కృషితో, కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో ఏపీకి గూగుల్, టీసీఎస్, ఎసెంచర్ వంటి ప్రపంచస్థాయి కంపెనీలన్నీ క్యూ కడుతూ యువతకు ఉద్యోగావకాశాలను మెరుగుపరుస్తున్నాయి.

# ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతా సూచనలు :ఆర్టీవో

విశాలాంధ్ర–కందుకూరు : కందుకూరు ప్రాంతీయ రవాణాశాఖ అధికారి టి.వి.యన్ లక్ష్మీ ఆధ్వర్యంలో మంగళవారం కందుకూరు ఆర్టీవో కార్యాలయము నందు ఆటో డ్రైవర్ సోదరులకు రహదారి భద్రత పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా ప్రాంతీయ రవాణా శాఖాధికారి శ్రీమతి టివియన్ నాగ లక్ష్మీ ఆటో డ్రైవర్స్ కు రహదారి భద్రత పై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనమును నడుపునపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు వాహనములలో ఉంచుకోవలసిన ధృవీకరణ పత్రముల గురించి తెలియచేస్తూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తరువాతనే వాహనములను నడుపవలెనని తెలియచేశారు, ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని, మద్యం సేవించి వాహనం నడపరాదని, అధిక వేగంతో వాహనాన్ని నడపకుండా, రోడ్డు నియమాలను పాటించాలని, ఆటోలను రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ నిలపకుండా, కేటాయించిన స్థలాల్లోనే ఆపాలని తెలియచేశారు. కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి శ్రీ జంగాల అనిల్ గారు ఆటో వాహన చోదకులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించి అదేవిధంగా వాహనముల యొక్క సరైన ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకోవలసిందిగా తెలియచేశారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుంచుకోవాలి. ప్రమాదాలు నివారించడానికి నియమాలు ముఖ్యమైన సాధనాలు. కందుకూరు నియోజకవర్గం లోని ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ బాధ్యతగా ఉంటూ ఎవరు కూడా ప్రమాదాల బారిన పడకుండా సురక్షితంగా తమ గమ్యస్థానములకు చేరవలెనని తెలియచేశారు.

## అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేయాలి: సిపిఐ

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు** : అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేయాలని మున్సిపల్ కమిషనర్ నందన్‌ని సిపిఐ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షానవాజ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఎన్నో వాగ్దానం ఇచ్చిందని అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు పరచలేదన్నారు. అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వాలని ఆన్లైన్ వెంటనే ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు షబ్బీర్, షాజహాన్,తిరుపాల్ ,నరసయ్య, సుభాన్, హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ క్యాన్లు పంపిణీ

**విశాలాంధ్ర-వలేటివారిపాలెం:** శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు వాటర్ క్యాన్స్ పంపిణీచేశారు. కందుకూరు...చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం.. అనే నినాదంతో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈరోజు కీ.శే.గుర్రం మాలకొండయ్య జ్ఞాపకార్థం కుమారుడు హరిప్రసాద్,సరస్వతి శ్రీకామాక్షి కావ్య ప్రొవిజన్స్ సమోసా శివ సహకారంతో ఎంపీపీస్,చుండి పాఠశాలకు మూడు కూలింగ్ వాటర్ క్యాన్లను అందజేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులుసోమినేని రవిచంద్ర బాబు శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీకి ధన్యవాదములుతెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాలు సోమినేని రవిచంద్రబాబు,శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవారత్న డాక్టర్ రవ్వా శ్రీనివాసులు సెక్రటరీ పబ్బిశెట్టి వెంకట సురేష్ (జే.ఎమ్. షేర్స్ ఆఫీసు),సభ్యులు కోట వెంకటేశ్వర్లు, గోనుగుంట చంద్ర, గుర్రం రమేష్, పాఠశాల ఉపాధ్యాయులులి పాల్గొన్నారు.

## వనరుల పెంపుదలపై శిక్షణా కార్యక్రమం

**విశాలాంధ్ర-కలువాయి** : గ్రామపంచాయతీలలో సొంత ఆదాయ వనరుల పెంపుదల గురించి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం పంచాయతీ సర్పంచులు మరియు కార్యదర్శులకు, మంగళవారం కలువాయి ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రారంభించారు ముందుగా మహాత్మాగాంధీ, డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎ. శైలజ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల స్వయం సమృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్య నిర్వహణ, పంచాయతీ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి సొంత ఆదాయ వనరులను సమకూర్చుకోవడంపై దృష్టి సారించాలన్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో ప్రస్తుతము నిర్వహిస్తున్న పన్నులు వసూలు చేయడంతో పాటుగా గ్రామపంచాయతీలలో సొంతంగా ఆదాయ వనరులను పెంపొందించుకునే అవకాశాలను పరిశీలించి వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు. అనంతరం డిప్యూటీ ఎంపీడీవో జి .వి రమేష్ బాబు మాట్లాడుతూ కర్నూలు జిల్లా " బిల్లేకల్ " అనే గ్రామ పంచాయతీలో ప్రజల సహకారంతో టమోటా మార్కెట్ నిర్వహణ ద్వారా సగటున సంవత్సరానికి 40 లక్షల రూపాయలు ఆదాయం పొందుతున్నట్లుగా తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచులు మరియు కార్యదర్శులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి

### 9 మంది అరెస్టు, రూ.18,400 నగదు స్వాధీనం

**విశాలాంధ్ర-కావలి:** కావలి రూరల్ ఇన్‌స్పెక్టర్ జి.రాజేశ్వర రావు ఆదేశాల మేరకు, రూరల్ ఎస్ఐ బాజిబాబు తన సిబ్బందితో కలిసి మంగళవారం కావలి, ముసునూరు సమీపం లోని ఖాళీ ప్రదేశంలో పేకాట ఆడుతున్న వారిపై దాడి చేశారు. ఈ దాడుల్లో 9 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి ?18,400 నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిపై కేసు నమోదు చేశారు.గ్రామాల్లో పేకాట, కోడిపందాలు లేదా గంజాయి విక్రయాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ బాజిబాబు కోరారు.

## అంగనవాడి కేంద్రంలో పౌష్టిక ఆహార మాసోత్సవాలు

**విశాలాంధ్ర-కందుకూరు** : కందుకూరు ప్రాజెక్టు ఏ సెక్టార్ లోని బూడిద పాలెం అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ ఉషారాణి ఆదేశాల మేరకు సూపర్ వైజర్ షేక్ .షకీలా బేగం పౌష్టికాహార మసోత్సవాలు జరిపించారు. ఈ కార్యక్రమంలో తల్లులు గర్భవతులు బాలింతలు అంగన్వాడీ కార్యకర్తల తో మన సొంత ఉత్పత్తుల కోసం మనమేప్రోస్తహిద్దాం అని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సుజాత రోహిణి నీలిమ కేశవ కుమారి యాస్మిన్ షాకిరా ఏఎన్ఎం పాల్గొన్నారు

# వంద ఏళ్లకు ఉపయోగపడేలా షాదీ మంజిల్ ను నిర్మించాం

### షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు** : ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మున్సిపల్ కమిషనర్ నందన్ తో కలిసి మంగళవారం కోటమిట్టలోని షాదీమంజిల్ను పరిశీలించారు. అక్కడ జరుగుతున్న మరమ్మత్తులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ నారాయణ మంత్రిగా నేను మేయర్ గా ఉన్నప్పుడు షాది మంజిల్ ను ప్రారంభించాం. రాబోయే వందేళ్ళ వరకు ప్రజలకు ఉపయోగ పడాలని నిర్మించాం. ప్రజలపై భారం పడకూడదని 20 లక్షల రూపాయలతో మంత్రి నారాయణ ఎంపీ విపిఆర్ హైరర్స్ సామాగ్రిని ఉచితంగా అందజేశారు. కార్పొరేషన్ లో ఆర్థిక లోటు ఉన్న షాది మంజిల్ లో మరమ్మత్తులు నిర్వహిస్తున్న కమిషనర్కు ప్రత్యేక ధన్యవాదాలు. ఇది ప్రజల ఆస్తి రాజకీయాలకు పార్టీలకు సంబంధించింది కాదు దీనిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది. వక్ఫ్ బోర్డ్ భూమి గురించి మాట్లాడుతూ...జామియా మసీదు ఆస్తి ని కాపాడేందుకు వక్ఫ్ అధికారులు రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించారు. జామియా మసీదు స్థలాలను ముతవల్లీలు అమ్మేసేందుకు సేల్ అగ్రిమెంట్ చేయడంతో సస్పెండ్ చేశామన్నారు. ప్రజల నుంచి పలు రకాల వినతులు వస్తున్నాయి ఏం చేయాలో ఎలా చేయాలో ఎప్పుడు చేయాలో చర్చిస్తాం. మాగుంట లేఔట్ కే రెడ్డి ఇంటి వద్ద నుండి మొత్తం వక్ఫ్ స్థలాలే. 1983 నుండి కోర్టు వివాదాల్లో ఉన్నాయి అక్కడికి వెళ్లి కంచె వేయలేం. అక్కడ కూడా కంచె వేసే రోజులు వస్తాయి. దేవుడి పేరు చెప్పే సమాజం పేరు చెప్పి వైఎస్ఆర్సిపి నాటకాలు ఆడుతుంది. రాజకీయాలు పక్కన పెట్టి దేవుడి పనులు జాగ్రత్తగా చేయాలి. నా కంఠంలో శ్వాస ఉన్నంతవరకు ఒక్క అంగుళం భూమి కూడా పోనివ్వను. పార్టీలు బంధుత్వం స్నేహితం నావద్ద పనిచేయవు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా కాపాడాల్సిన బాధ్యత నీపై ఉందని చంద్రబాబు అన్నారు. దేవుడే దిగివచ్చి దేవుడి ఆస్తులు ఎవరికన్నా ఇవ్వమన్నా నేను ఇవ్వను. నా టర్మ్ అయిన తర్వాతే వక్ఫ్ దొంగలకు వక్ఫ్ బ్లాక్ మెయిలర్లకు వక్ఫ్ రియాల్టర్లకు పండగ. నేనుండగా పండగ ఉండదు.కార్యక్రమంలో స్థానిక టీడీపీనాయకులుపాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**విశాలాంధ్ర - పొదలకూరు**: పటిష్ఠ భారత్ నిర్మాణానికి కృషి చేస్తామని దేశ ప్రజలంతా ప్రతిజ్ఞ చేయాలని పొదలకూరు పీఏసీఎస్ చైర్మన్ తలచీరు మస్తాన్ బాబు, పొదలకూరు ఎస్.ఐ హనీఫ్ పేర్కొన్నారు. మంగళవారం భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ (న్యూఢిల్లీ) సౌజన్యంతో అమ్మ మహిళా సేవా సమాజ్ ఆధ్వర్యంలో పట్టణంలోని విజ్ఞా న్ కాలేజీలో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో పట్టణ అధ్యక్షులు బొద్దులూరు మల్లిఖార్జున్ నాయుడు,రూరల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమర్తలూరు చెంచయ్య, ఆకులూరు విజయ్, టీడీపీ నాయకులు అలుపూరు. శ్రీనివాసులు, పెంచల నాయుడు పాల్గొన్నారు. ముందుగా బాబా సాహెబ్ అంబేద్కర్ , చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అమ్మ మహిళా సేవా సమాజ్ ప్రెసిడెంట్ సుమతి, సెక్రటరీ అహ్మద్, ప్రిన్సిపాల్ ఏ.సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్స్ సీ.హెచ్.కృష్ణ, ఏ.చంద్ర శేఖర్,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు పేద, మధ్యతరగతికి వరం

**విశాలాంధ్ర-ముత్తుకూరు:** కేంద్రం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు చేపట్టిన జీఎస్టీ తగ్గింపు కారణంగా పేద, మధ్యతరగతి వర్గాలకు మరింత ఆదా చేకూరే అవకాశాలు ఉంటాయని టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు నీలం మల్లికార్జున యాదవ్, మాజిరెడ్డి శ్రీధర్ రెడ్డిలు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని షాపుల వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి షాప్ కు వెళ్లి ఎన్డీఏ కూటం ప్రభుత్వం చేపట్టిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా తాము షాపులకు రావడం జరిగిందన్నారు. ప్రధానంగా పేద, తరగతి వారికి మేలు చేకూరేలా కూటమి ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపును చేపట్టిందన్నారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తాము ఈ కార్యక్రమాన్ని ఇక్కడ చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మునుస్వామి, స్టేట్ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ అల్తాఫ్, మండల నాయకులు కృష్ణపట్నం ఆలయాల చైర్మన్ మామిడాల సీనయ్య, బోలిగర్ల శ్రీను, అక్కయ్య గారి ఏడుకొండలు, సుంకర శ్రీనివాసులు, పల్లికొండ సీనయ్య, విజిల్ రెడ్డి, రాంబాబు, దండు శ్రీనివాసులు, జనార్ధన్, పట్టపు శోభన్ గుంజి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్గానిక్ ఇండియా అరకు ఇన్‌స్టంట్ కాఫీ విడుదల

**విశాలాంధ్ర-నెల్లూరు** : టాటా ఉత్పత్తి అయిన ఆర్గానిక్ ఇండియా, ఇటీవల అరకు ఇన్‌స్టంట్ కాఫీని విడుదల చేసింది. ప్రీమియం 100% అరబికా కాఫీతో తయారు చేయబడిన సర్టిఫైడ్ ఆర్గానిక్ కాఫీ మిశ్రమం ఇది. అత్యంత సహజమైన అరకు వ్యాలీ భూముల నుండి తీసుకోబడిన ఈ ఉత్పత్తి నైతికంగా సాగు చేసిన సేంద్రీయ పదార్థాల వేడుక. పర్యావరణం, స్థానిక సమాజాల సాధికారత పట్ల బ్రాండ్ అచంచలమైన నిబద్ధతకు ఈ ఆవిష్కరణ ఒక నిదర్శనం. నిబద్ధతతో రూపొందిన ఈ ఇన్‌స్టంట్ కాఫీ కేవలం పానీయం కంటే ఎక్కువ - ఇది ప్రతి కప్పులో కలిపిన స్వచ్ఛత, స్థిరత్వం, సంస్కృతి మిశ్రమం. ఆర్గానిక్ ఇండియా అరకు కాఫీ 100% ప్రీమియం అరబికా బీన్స్‌తో తయారు చేయబడింది. ఇది రుచికరమైన ఫ్రూటీ, చాక్లెట్ నోట్‌తో గొప్ప, మృదువైన సువాసనను అందిస్తుంది. అరకు లోయలో ఎత్తైన ప్రాంతాలు అంటే సుమారు 3000 అడుగుల ఎత్తులో పెరిగిన ఈ ఉత్పత్తి దాని విభిన్న మూలం నుండి దాని ప్రత్యేక గుర్తింపును పొందింది. ఈ ప్రాంతం సారవంతమైన నేల, చల్లని వాతావరణం, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు ప్రకృతి, కాఫీ రెండింటినీ ఆరాధించే వారికి దీనిని ఒక ప్రత్యేకమైన ఎంపికగా చేస్తాయి. అరకు లోయ నుండి కాఫీని సేకరించడం ద్వారా, బ్రాండ్ ఉత్పత్తినిపెంచుతోంది. ఇది స్థానిక గిరిజన రైతులకు వారి గొప్ప వ్యవసాయ వారసత్వాన్ని ప్రోత్సహించడమే కాకుండా సంరక్షించడం ద్వారా ప్రయోజనం చేకూరుస్తుందని టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, ప్యాకేజ్డ్ బేవరేజెస్, ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు పునీత్ దాస్ అని అన్నారు. ఈ ఉత్పత్తి 50 గ్రాముల ధర రూ.500. ఆర్గానిక్ ఇండియా వెబ్‌సైట్, అమెజాన్, ఆర్గానిక్ ఇండియా స్టోర్‌లతో సహా వివిధ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉంది.

## కొండసముద్రంలో పోషణ మహా కార్యక్రమం

**విశాలాంధ్ర-వలేటివారిపాలెం:** కందుకూరు ప్రాజెక్టు వలేటివారిపాలెం 2 సెక్టార్ లోని కొండ సముద్రం అంగన్వాడి సెంటర్‌లో సిడిపిఓ కె ఉషారాణి సూచనల మేరకు సూపర్వైజర్ కే సునీత అధ్యక్షతన 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల కార్యక్రమం కొండసముద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ థీమ్ అయినటువంటి ఓకల్ ఫర్ లోకల్ అనగా స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడం మనకు సహజంగా లభించే పండ్లు కూరగాయలు ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటామని వ్యాధులు దరి చేరవని ప్రతి ఒక్కరూ బాల్యం నుండి వృద్ధుల వరకు పోషకాహారం పై అవగాహన పెంచుకోవాలని అందరూ సమతుల ఆహారం తీసుకోవాలని తమ జీవనశైలిని మార్చుకొని రాగులు, జొన్నలు మొదలైనటువంటి మిల్లెట్స్ వాడకం పెంచుకోవాలని తెలియజేశారు. అనంతరం అంగన్వాడీ పరిధిలోని గర్భవతికి సీమంతం కార్యక్రమము ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత స్కూల్ హెడ్మాస్టర్ గోపాల రెడ్డి అంగన్వాడి వర్కర్స్ శిరీష నాగేంద్ర శిరోమణి అంగన్వాడీ హెల్పర్ గ్రామస్తులు పాల్గొన్నారు

## 17న నెల్లూరులో విద్యుత్ అదాలత్

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు** : 17 వతేదీ శుక్రవారం నెల్లూరు టౌన్లో ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని టౌన్ లోని అన్ని వర్గాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. నగరంలోని రామ్మూర్తి నగర్ మిలీనియం సబ్ స్టేషన్ సబస్టేషన్ ప్రక్కన జరుగుతుంది. వినియోగదారులు తమ సమస్యలను వెంటనే పరిష్కరించుకోవచ్చు. ఈ ప్రత్యేక విద్యుత్ అదాలత్ 17వతేదీ శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్రసెల్ ఫోరం వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని నెల్లూరు టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారుఈ అదాలత్ లో సి.జి.ఆర్.ఎఫ్. చైర్ పర్సన్ వి.శ్రీనివాస ఆంజనేయ మూర్తి , ఆర్థిక సభ్యులు జి. మధు కుమార్, టెక్నికల్ సభ్యులు ఏ.శ్రీనివాస బాబు, ఇండిపెండెంట్ మెంబెర్ డబ్ల్యూ.విజయ లక్ష్మీ ,డిస్కం అధికారులుజిల్లాసూపరింటెండింగ్ ఇంజనీర్ కె.రాఘవేంద్రం పాల్గొంటారని తెలిపారు. వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలపై వ్రాత పూర్వక ఫిర్యాదు ద్వారా తెలియపరచి వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

## ఐదు సచివాలయాల్లో పోషణ మాసం కార్యక్రమం

**విశాలాంధ్ర-కలువాయి** : కలువాయి మండలంలోని ఉయ్యాలపల్లి, మాదన్నగారి పల్లి, తోపు గుంట, కుల్లూరు, చింతల పాలెం, ఎర్రబల్లి గ్రామాల లోని అంగన్వాడీ కేంద్రంలో మంగళ వారం సూపర్వైజర్లు ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. చిన్నపిల్లలకు బాలింతలకు అందజేసే పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సచివా లయం సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## గేద పొడిచి వ్యక్తికి తీవ్ర గాయాలు

**విశాలాంధ్ర - వరికుంటపాడు:** తోటల చెరువుపల్లి గ్రామంలో మాతకాల వెంకటేశ్వర్లు ని గేద పొడిచి తీవ్ర గాయాలైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోమవారం సాయంత్రం మాతకాల వెంకటేశ్వర్లు పొలంలో గొర్రెలు మేపుతుండగా అటుగా వచ్చిన గేదెను అదిలించబోయి ప్రమాదం చోటు చేసుకుంది. క్షతగాత్రుని స్థానికుల సహాయంతో నెల్లూరు ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు .

## అంగన్వాడీ కేంద్రంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం

**విశాలాంధ్ర - పొదలకూరు** : వెంకటాచలం ప్రాజెక్టు, పొదలకూరు సెక్టార్ పొదలకూరు -1 సచివాలయం పరిధిలోని నరసారెడ్డి కాలనీ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం సిడిపిఓ విజయలక్ష్మి ఆదేశాల మేరకు "పోషణ్ మహా" కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతిలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆత్మ గౌరవం కాపాడడం కోసం పోరాటం చేసిన ఎలనార్ రూజ్ వెల్ట్ పుట్టిన రోజైనా అక్టోబర్ 11వ తేదీని అంతర్జాతీయ బాలికా దినోత్సవం గా జరుపుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీస్ సిహెచ్ .వి. రూప, అంగన్ వాడీ కార్యకర్తలు లక్ష్మి, రత్నమ్మ, మణెమ్మ, కుమారి, రమాదేవి, అమరావతి, కిశోరి బాలికలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ

**విశాలాంధ్ర -మనుబోలు:** మనుబోలు ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ ల కు కార్యదర్శులకు పంచాయతీ ఆదాయ వనరులపై శిక్షణ శిబిరాన్ని ఎంపీపీ వజ్రమ్మ ప్రారంభించారు. ఎంపీడీవో జలజాక్షి మాట్లాడుతూ పంచాయితీలలో ఆదాయ వనరులను గుర్తించి తద్వారా పంచాయతీలను అభివృద్ధి చేయాలన్నారు. లైసెన్స్ ఫీజులు ,పన్నులు ,వేలం పాటల గురించి ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు: మోహన్ రావు ,గరుడయ్య, పవన్, దేవసేన అంకయ్య, బాబిరెడ్డి ప్రసాద్ సర్పంచులు: పద్మమ్మ, వెంకటరమణయ్య, సునీల్, ఏడుకొండలు, బందెల వేణుగోపాల్ పాల్గొన్నారు.

## పౌష్టికాహార మాసోత్సవాలు

**విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:** వెంకటాచల మండలం ఐసిడిఎస్ సర్వేపల్లి సెక్టర్ లోనే జంగాలపల్లి అంగన్వాడి కేంద్రం నందు మంగళవారం పోస్టుగా మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడి సూపర్వైజర్ పద్మజ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మజ, అంగన్వాడి టీచర్ కవిత, హెల్పర్ అరుణమ్మ పాల్గొన్నారు.

# వి.ఎస్.యూలో పర్యాటక రంగం పుస్తక ఆవిష్కరణ

**విశాలాంధ్ర-నెల్లూరు** : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో "టూరిజం: ఇన్నోవాటివ్ పత్వయ్స్ టూ సూస్తాయినబ్లె లివలిహూడ్స్ డైవర్సిఫయింగ్ రూరల్ అక్కుపషన్స్ " అనే పుస్తకాన్ని విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యాటక రంగం గ్రామీణ సమాజాల ఆర్థిక స్థిరత్వానికి కొత్త మార్గాలను సృష్టిస్తుందని తెలిపారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో పర్యాటక రంగం కీలకమైందని, యువత ఈ రంగంలో సృజనాత్మక ఆలోచనలతో ముందుకు రావాలని సూచించారు. పుస్తక రచయిత డా. మైల. త్యాగరాజు మాట్లాడుతూ "గ్రామీణ సమాజాల్లో ఉపాధి వైవిధ్యానికి పర్యాటకం ఎలా దోహదపడగలదో ఈ గ్రంథంలో విశ్లేషించామన్నారు. సుస్థిర పర్యాటక పద్ధతులు భారతదేశం వంటి దేశాలకు అత్యంత అవసరం అని వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. కె. సునీత, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, పర్యాటక విభాగాధిపతి డా. పి. సుజాత, ఆచార్య కె.వి.ఎస్.యన్. జవహర్ బాబు, డా. కోట నీలా మణికంఠ ఎం. విక్రమ్ కుమార్ తదితర అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని పర్యాటక విభాగం ఆచార్యులు మరియు అధ్యాపకులు సమన్వయం చేశారు. పుస్తక ఆవిష్కరణ అనంతరం వి.సి. ఆచార్య అల్లం శ్రీనివాసరావు రచయితను అభినందించి, "ఇలాంటి పరిశోధనా గ్రంథాలు విద్యా వాతావరణాన్ని సమృద్ధిగా చేస్తాయి. విద్యార్థులు పరిశోధనతో పాటు సామాజిక ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త ఆలోచనలు తీసుకురావాలి అని ప్రోత్సహించారు.

## యూరియా పంపిణీపై అవగాహన సదస్సు

**విశాలాంధ్ర -కలువాయి** : రబి 2025-26 సీజన్ కు యూరియా పంపిణీపై రైతులకు అధికారులు మరియు ఎరువుల డీలర్లకు, ప్రజా ప్రతినిధులకు అవగా హన సదస్సు మంగళవారం వ్యవసాయ కార్యాలయంలో నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో పొదలకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు శివ నాయక్, మండల వ్యవసాయ అధికారి ప్రతాప్ మరియు మండల వ్యవసాయ అధికారి చల్లా కళారాణి మాట్లాడుతూ ముఖ్యంగా యూరియా అధిక మోతాదులో వాడడం వల్ల జరిగే అనర్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు, చల్ల రఘురామిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు జగదల్ నాయుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు, మరియు ఉద్యాన సహాయకులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

## పురపాలక సంఘ ఆధ్వర్యంలో విండ్రో కంపోష్టు తయారీ

**విశాలాంధ్ర-కావలి** : వార్డులనుండి చెత్త సేకరించి పెట్టే బోన్స్ మరియు బ్లాక్ స్పాట్స్ ను గ్రీన్ స్పాట్స్గా మార్చిన తులసి వనాలను నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్ సిబ్బంది సందర్శించి కావలి పురపాలక సంఘం చేపడుచున్న కార్యక్రమాలను అభినందించడం జరిగింది. అనంతరం ప్రాంతీయ సంచాలకులు, పురపరిపాలనా శాఖ మరియు కావలి మున్సిపల్ కమీషనరు జి.శ్రావణ్ కుమార్ వారితో పారిశుద్ధ్యముపై చర్చించడం జరిగినది. సదరు కార్యక్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టరు, యండి. బషీర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి

**విశాలాంధ్ర-కావలి:** మాట తప్పడం - మడమ తిప్పడం " అలవాటైన ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు 1,143 మంది అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీని రెండురోజుల క్రితం డీఎస్సీ ద్వారా రెగ్యులర్ అయిన కొత్త ఉపాధ్యాయులు గిరిజన గురుకుల పాఠశాలల్లో చేరగా అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు రోడ్డున పడ్డారు. రెగ్యులర్ టీచర్లు చేరే విధానం ప్రక్రియ ప్రకారం జరిగినా అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల పరిస్థితి ఏమిటో ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేకుండా చేయడం వల్ల 1,143 మంది అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు ఉపాధిని కోల్పోయి భవిష్యత్ పట్ల తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల ముందిచ్చిన హామీతో ఇందాకా ఆశలు పెట్టుకున్న అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు ఇపుడు దిక్కుతోచని పరిస్థితిలోకి నెట్టివేయబడ్డారు అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులను కాంట్రాక్టు పద్ధతిలోకి మార్చి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని జాతీయ ఎస్టీ కమిషన్ చేసిన సిఫార్సులను కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం గమనార్హం తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు పోరుబాట పట్టక ముందే అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించే కార్యాచరణ ప్రణాళిక రూపొందించి వారికి న్యాయం చేయాలన్నారు.

## చిన్న పిల్లలను అంగన్వాడీ కేంద్రంలోనే ఉంచాలి

**విశాలాంధ్ర-మనుబోలు:** మూడు నుంచి ఆరేళ్ల పిల్లలను అంగన్వాడీ కేంద్రంలోని ఉంచాలని ఐసిడిఎస్ మడమ నూరు సెక్టర్ సూపర్వైజర్ పద్మజ పేర్కొన్నారు. మంగళ వారం మనుబోలు మండలంలోని మడమనూరు గ్రామ (బిసి) అంగన్వాడి కేంద్రంలో 8 వ రాష్ట్రీయ పోషణ మసోహొత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలోఆమె మాట్లాడుతూ వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి ఆదేశాల మేరకు మండలములోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా గర్భవతులు, బాలింతలు ,6 నుండి 3 సంవత్సరాల పిల్లలు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే అదనపు పోస్టికాహారం లబ్ధిదారులు తప్పకుండా క్వాంటిటీ ప్రకారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు: ఉమా, జ్యోతి ,రాజేశ్వరి, కాంతమ్మ ,మస్తానమ్మ, ఏఎన్ఎం ఉమామహేశ్వరి, ఏఎన్ఎం మస్తానమ్మ, ఎం ఎల్ హెచ్ పి సుప్రజా, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగురాలికి నిత్యావసర సరుకుల పంపిణీ

**విశాలాంధ్ర-ఆత్మకూరు** : ఆత్మకూరు 15వ వార్డుకు చెందిన దివ్యాంగురాలు కొమరగిరి రమణమ్మకు డాక్టర్ వింజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ అధినేత,డాక్టర్ ప్రణీత్ తమ ట్రస్ట్ ద్వారా నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ సరుకులను ట్రస్ట్ సభ్యుడు తోడేటి అశోక్ రమణమ్మ ఇవ్వడం జరిగింది. కొమరగిరి రవణమ్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ ప్రణీత్ గత ఆరు సంవత్సరా లుగా మా కుటుంబానికి ఎంతో మనో ధైర్యాన్ని కలిగిస్తూ,మాకు జీవనోపాధికి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారని ఆమె అన్నారు. ఇలాంటి మంచి మానవత్వం ఉన్నవాళ్లు చాలా అరుదుగా ఉంటారని, వీళ్ళ కుటుంబం ఎల్లప్పుడూ నిండు నూరేళ్లు, సుఖ సంతోషాలతో ఉండాలని , డాక్టర్ ప్రణీత్ కు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తోడేటి అశోక్, రహీమ్, చందలూరు పాటి మహేష్, తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలి

**విశాలాంధ్ర-ముత్తుకూరు:** గ్రామ పంచాయతీల అభివృద్ధికి స్థానికంగా వనరుల సేకరణ ఏ విధంగా చేసుకోవాలి వాటితో ఎలాంటి పనులు చేపట్టాలి అనే అంశాలపై పంచాయతీ సర్పంచ్లకు, ఎంపీటీ సభ్యులకు, పంచాయతీ కార్యదర్శులకు సచివాలయ ఉద్యోగులకు మొదటి రోజు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో నాగమణి తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమం 14, 15 తేదీలలో నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గండవరపు సుగుణ, ఈవోపీఆర్డి హేమంత్ కుమార్, ఏవో శివ భాస్కర్ రావు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

## కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డులో పర్యటించిన కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 24వ డివిజన్ కల్లూరుపల్లి, హౌసింగ్ బోర్డు కాలనీ, శ్రీలంక కాలనీ, ఆర్.డి.టి కాలనీ, ఇందిరమ్మ కాలనీ, గొలగమూడి రోడ్డు తదితర ప్రాంతాలలో మంగళవారం పర్యటించారు. డివిజన్ పరిధిలో జరుగుతున్న డ్రైన్ కాలువల నిర్మాణం పనులను కమిషనర్ పర్యవేక్షించారు. నిర్మాణ పనులను నాణ్యతతో నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలన్నారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. ఆర్.డి.టి కాలనీలో సీసీ రోడ్లు, డ్రైను కాలువలు, విద్యుత్ విధి దీపాలు తదితర మౌలిక వసతులను కల్పించాలని స్థానిక ప్రజలు కమిషనర్ ను విజ్ఞప్తి చేయగా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ నిర్వాహకులతో సంప్రదించి నిధులను భాగస్వామ్యం చేసుకునేలా ప్రతిపాదనలను రూపొందించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అరవ శ్రీనివాసులు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

### గూగుల్ క్లౌడ్ సంస్థ రాక

# రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి మైలురాయి

**యువతకు 2 లక్షల ఉద్యోగాలు, 1.33 లక్షల కోట్ల పెట్టుబడులు: కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి**

విశాలాంధ్ర-కావలి: రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి గూగుల్ క్లౌడ్ సంస్థ రాక మైలురాయిగా నిలుస్తుందని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. గత 12 నెలలుగా లోకేష్ చేసిన కృషి ఫలితంగా రూ. 1.33 లక్షల కోట్ల పెట్టుబడులతో పాటు 2 లక్షల ఉద్యోగాలను సృష్టించే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడం చారిత్రాత్మక విజయం అని అన్నారు. దేశంలోనే తొలిసారి 15 బిలియన్ డాలర్ల ఎఫ్ఐ పెట్టుబడులు సాధించడం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ రాక టెక్ రంగానికి గేమ్ చేంజర్‌గా మారినట్లే, విశాఖలో గూగుల్ క్లౌడ్ రాక రాష్ట్ర భవిష్యత్తు రూపురేఖలను మార్చబోతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణను మాటలకే పరిమితం చేయకుండా శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతిపెద్ద ఏఐ హబ్, డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోతోందని తెలిపారు. దీని ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థతో పాటు వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలు బలోపేతం అవుతాయన్నారు. గూగుల్ ఏఐ హబ్ రాకతో విశాఖ 'సిటీ ఆఫ్ డెస్టినీ' నుంచి 'సిటీ ఆఫ్ డిజిటల్ డెస్టినీ' గా మారనుందని, ఈ ఒప్పందం రాష్ట్ర భవిష్యత్తుకు గేమ్ చేంజర్‌గా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## బండేపల్లి చెరువు అక్రమణల తొలగింపు

విశాలాంధ్ర:-మనుబోలు : బండేపల్లి చెరువు ఆక్రమణల తొలగింపును అధికారులు మంగళవారం చేపట్టారు. బండేపల్లి కాలువ కింద చెరువుల ఆక్రమణల తొలగింపును నీటి సంఘం అధ్యక్షులు కోదండరామిరెడ్డి ఆధ్వర్యంలో ఇరిగేషన్ అధికార వెంకటేశ్వర్లు రెవెన్యూ అధికారుల సమక్షంలో తొలగించారు. అక్రమన ల తొలగించి ఫెన్సింగ్ వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తో పాటు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రైతులకు సాగుకు నీటి పారుదల ఇబ్బందికరంగా ఉండడంతో అక్రమణులు తొలగించడం జరుగుతుందని ఇరిగేషన్ ఏఈ పేర్కొన్నారు. బండేపల్లి, అక్కంపేట తదితర గ్రామాల చెరువుల ఆక్రమణలను జేసీబీలతో తొలగిస్తున్నామని అన్నారు. రైతులు కూడా స్వచ్ఛందంగా తరలివచ్చి ఆక్రమణ తొలగింపకు సహకరించాలని కోరారు. బండేపల్లి కాలువ కింద ఉండే 14 చెరువుల్లో అక్రమనలు తొలగిస్తామని నీటి సంఘం అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉడతా రవి, యరగల రవి తదితరులు పాల్గొన్నారు.

## టపాసుల దుకాణదారులతో ఎస్సై సమావేశం

విశాలాంధ్ర-మనుబోలు:: మనుబోలు టపాసా దుకాణదారులతో ఎస్సై శివ రాకేష్ పోలీస్ స్టేషన్లో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు మండలంలోని వ్యాపారస్తులు పోలీస్ ,రెవిన్యూ, అగ్నిమాపక శాఖల అనుమతులు పొందిన తర్వాతే బాణాసంచా విక్రయాలు కొనసాగించాలన్నారు. అనుమతులు పొందిన షాపులు జనసంచారం తక్కువగా ఉండే విశాలమైన ప్రదేశాలలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రమాదాలు నివారిం చేందుకు ప్రతి దుకాణం వద్ద నీటి డ్రమ్ములు ,పొడి ఇసుక, అగ్ని మాపక పరికరాలు ఉంచుకోవాలన్నారు. అనుమతులు లేకుండా బాణాసంచ విక్రయించిన, నిల్వచేసిన, తయారు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

### పదవ తరగతి విద్యార్థులు

## ఉత్తమ ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర-ఉదయగిరి: పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని స్థానిక మండల విద్యాధికారి టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని వెంగళరావు నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పరిశీలించారు. పాఠశాలలో జరుగుతున్న ఎఫ్ఎ2 పరీక్షలను పరిశీలించి అనంతరం 10వ తరగతి విద్యార్థులు రానున్న పరీక్షల్లో నూటికి నూరు శాతం ఫలితాలతో ఉత్తమ మార్కులు సాధించడం ఎలా అనే దానిపై విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. తదుపరి డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనమును పరిశీ లిస్తూ స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించారు. పాఠశాలలో సాంఘిక శాస్త్ర బోధించే ఉపాధ్యాయులు లేకపోవడంతో వాలంటీర్ షేక్ ఆఫ్రిన్ ఫాతిమా విద్యార్థులకు స్వచ్ఛందంగా సాంఘిక శాస్త్రం బోధించేవారు. ఈ సందర్భంగా ఆమెను మండల విద్యాశాఖ అధికారి, ప్రధాన ఉపాధ్యాయులు షేక్ హసీనా పాఠశాల సిబ్బంది పాఠశాలకు ఆమె చేసిన సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు షేక్ హసీనా పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## టపాసుల షాపుల యజమానులు జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర- ముత్తుకూరు: దీపావళి పండుగసందర్భంగా ఏర్పాటు చేసే టపాసుల షాపుల యజమానులు తప్పనిసరిగా లైసెన్సు ప్రకారంగా పొందు పరిచిన ప్రతి షరతులను పాటించాల్సిన అవసరం ఉందని కృష్ణపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్, కృష్ణపట్నం పోర్ట్ ఎస్సై శ్రీనివాస లిటిల్ తెలిపారు. మంగళవారం షాపులో యజమానులతో మాట్లాడుతూ షాపుకు షాపుకు దూరం పాటించాలన్నారు. మండల పరిషత్ కార్యాలయం వెనుక భాగంలో గత ఏడాది వేసిన చోటే షాపులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కృష్ణపట్నం సర్కిల్ పరిధిలోని తోటపల్లి గూడూరు, ముత్తుకూరు, కృష్ణపట్నం పోర్ట్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రజలు దీపావళి రోజున టపాకాయలు కాల్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే సాధ్యమైనంత వరకు దూరంగా ఉండి టపాకాయలును కాల్చాలని, పిల్లలను టపాకాయలు కాల్చనీయకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించి ప్రమాదాలకు గురికా వద్దని ఆయన సూచించారు.

## ప్రధానమంత్రి సభ ఏర్పాట్లను పరిశీలించిన ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు : ఈ నెల 16 న కర్నూలులో జరగనున్న " సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ " భారీ బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరు కానున్నారు. ఈ సభా సన్నాహకాలను నేడు నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటైన కమాండ్ కంట్రోల్ రూం, సభా ప్రాంగణంలో అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, సహచర శాసనసభ్యులు ముఖ్య నాయకులతో కలిసి కందు కూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ప్రధాని సభకు రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాది మంది ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్, తాగునీరు, ఆహారం, వైద్య సేవలు తదితర అంశాలపై అధికారులు పూర్తి సమన్వయంతో పనిచే యాలని, ఎవరికి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సమావేశంలో సూచించారు.

## మండల సర్వసభ సమావేశం

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ సభ సమావేశం నిర్వహించారు. ఈ మండల సర్వ సభ సమావేశం ఎంపీపీ వేణు గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మరియు ఎంపీటీసీ సభ్యులు మరియు అన్ని శాఖల అధికారులు గ్రామ కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రఫీ ఖాన్ మాట్లాడుతూ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో చేపట్టవలసిన పనులు, నిధుల గురించి వివరించారు. అంతేకాక గ్రామాల్లో పెండింగ్ రోడ్లు ఉంటే వెంటనే వేసి బిల్లులు వెంట వెంటనేపడే అవకాశం ఉందని ఆయన అన్నారు. గ్రామా లలో చేపట్టవలసిన అత్యవసర పనుల గురించి మరియు గ్రామలలో ఉండే సమస్యల గురించి సర్పంచుల వద్ద తెలుసు కొని, ఆ సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులకు ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, ఎంపీడీవో రఫీ ఖాన్, జడ్పిటిసి పెమ్మసాని లక్ష్మీ ప్రసన్న, ఎంపీటీసీ తూమాటి శశిధర్ రెడ్డి, గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను రక్షించుకుందాం

### సేవ్ ది గర్ల్ చైల్డ్ ర్యాలీ

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఆడపిల్లలను రక్షించు కుందాం-సేవ్ ది గర్ల్ కార్యక్రమం చుండి గ్రామం లోని చుండి ఆదర్శ పాఠశాలలో ఏఎన్ఎం లావణ్య మరియు ఎంయల్ హెచ్ పీ శిరీష ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సేవ్ ది గర్ల్ చైల్డ్ (ఆడపిల్లల్ని రక్షిద్దాం) క్యాంపెయిన్ లో భాగంగా మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు ఆడపిల్ల పుట్టుక ఆవశ్యకతపై, లింగ వివక్షత నిర్మూలనపై పెద్ద ఎత్తుననినాదాలుచేస్తూప్రజలకి అవగాహన కల్పించారు. వారికి ఇష్టమైన రంగంలో ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించేలాగా, ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తమ వంతు ప్రోత్సాహం అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలోఇంచార్జ్ ప్రిన్సిపాల్ సుప్రియ,పాఠశాల ఉపాధ్యాయులు, ఆశాలు వరమ్మ, వెంకటలక్ష్మి మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## మసీదు కాలనీలో పరిశుభ్రత కార్యక్రమం

విశాలాంధ్ర-కావలి: కావలి రూరల్ మండలం ఆనేమడుగు పంచాయతీ మసీదు కాలనీలో సైడ్ కాలువలో మురుగు, చెత్త పేరుకు పోవడంతో దుర్వాసన వెదజల్లుతూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం పడినప్పుడు రామిశెట్టి గుంట నుండి మన్నంగిదిన్నె చెరువుకు వెళ్లాల్సిన నీరు కాలనీలో ఆగిపోవడంతో,కాలువల్లోని మురికినీరు ఇళ్లలోకి చేరి, గ్రామ ప్రజల్లో విషజ్వరాలు వ్యాప్తి చెందుతున్నట్లు ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు సన్నె షహెబ్ తెలిపారు. ఈ సమస్యపై ఆయన విజ్ఞప్తితో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు మురికికుప్పలు, చెట్లను తొల గించి ట్రాక్టర్ల ద్వారా తరలించారు. అనంతరం ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచే చర్యగా చెత్త వేసుకోవడానికి వరలు కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆనేమడుగు పంచాయతీ అధ్యక్షుడు గుడిపల్లి వెంకట్రావు, ఉపాధ్యక్షుడు కొంంకి రమణయ్య, ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసులు, కోశా ధికారి వేణుబాకం వెంకటేశ్వర్లు రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.